ఈనాడు అమరావతి

ఆదివారం 27 ఆగస్టు 2017 | 24 పేజీలు

అమరావతి ఆత్మీయత



ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారి అమరావతిలో శనివారం అడుగిడిన వెంకయ్యనాయుడికి ఆత్మీయ ఘనస్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి ర్యాలీగా 23 కి.మీ మేర వెళ్లిన వెంకయ్యకు దారిపొడుగునా ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వెలగపూడిలో రాష్ట్ర ప్రభుత్వం పౌరసన్మానం చేసింది. ఈ సందర్భంగా వెంకయ్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు జ్ఞాపికను అందజేశారు.

చిత్రమాలిక... మధ్యపేజీల్లో



ఖజానాలో కళ్లు మూసుకున్నారు..!

కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రూ.కోట్లు స్వాహా

ఈనాడు-అమరావతి

ఖజానా శాఖలో కొందరు ఉద్యోగులు ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్నా ఉన్నతాధికారులకు చీమకుట్టినట్లు ఉండటం లేదు. ఇంటి దొంగలను గుర్తించి భరతం పట్టే విషయంలో ప్రభుత్వం మెతకవైఖరిని అవలంభిస్తోంది. గుంటూరులోని జిల్లా ఖజానాశాఖ కార్యాలయంలో ఇటీవల ఎస్‌టీఓ స్థాయి అధికారి ఒకరు రూ.10 లక్షల నిధులను ఓ ప్రైవేటు వ్యక్తి ఖాతాకు మళ్లించి దుర్వినియోగానికి పాల్పడినట్లు తేలినా ఇప్పటి దాకా ఆ ఉద్యోగిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అదేమంటే విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారు. ఇంతకు ముందే తెనాలి సబ్‌ట్రెజరీ కార్యాలయంలో చిరుద్యోగి ఏకంగా రూ.1.20 కోట్లు బినామీ ఖాతాలకు మళ్లించి అక్రమాలకు పాల్పడినట్లు నిగ్గుతేలింది. కృష్ణా జిల్లా మచిలీపట్నం సబ్‌ట్రెజరీ కార్యాలయంలో రూ.75 లక్షలు మాయమైనట్లు అక్కడ కేసు నమోదయ్యింది. విధి నిర్వహణలో ఉద్యోగులు అక్రమాలకు పాల్పడటం వల్లే కాకుండా కొన్ని నిబంధనలకు విరుద్ధమైన చెల్లింపులు జరిపి అంతిమంగా ప్రభుత్వం నష్టపోయేలా వ్యవహరించారు. గుంటూరు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో ఒప్పంద ఉద్యోగులకు 2010 పీఆర్‌సీ బకాయిలు సుమారు రూ.కోటిన్నర దాకా చెల్లించారు. ఇది నిబంధనలకు విరుద్ధమైన చెల్లింపులని ఇప్పటికే గుంటూరు విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఇలా వరుస అక్రమాలతో ఖజానా శాఖ ప్రతిష్ఠ మసకబారుతుంటే ఉన్నతాధికారుల్లో చలనం ఉండటం లేదు. దర్యాప్తు పేరుతో అక్రమార్కులను వెనకేసుకొస్తున్నారనే అపవాదను మూటగట్టుకుంటున్నారు. ప్రభుత్వోద్యోగులు నెలవారీ జీతాల బిల్లులు, టీఏ, డీఏ బిల్లులు, వాహనాల ఇంధన బిల్లులు, (మిగతా 23లో)

చేపా..చేపా.. ఏమైపోయావ్!

అంతరించిపోతున్న కొరమీను

కైకలూరు, న్యూస్‌టుడే



కొల్లేరు పేరు వింటేనే చేపల పులుసు గుర్తుకు వచ్చి నోరూరుతుంది. ఈ సరస్సు ప్రత్యేకం.. కొరమీను. ఈ చేప పులుసు కొంత కాలంగా అందనంత దూరమవుతోంది. ఈ జాతి చేపలు దాదాపుగా అంతరించి పోతున్నాయి. మారల్స్ జాతికి చెందిన నల్లజాతి చేపల్లో ఒకప్పుడు కొల్లేరు ప్రాంతంలో మార్పులు, ఇంగిలాయిలు, మట్టగిడసలు, బొమ్మిడాయిలు, జెల్లలు, గురకలు, థిలాపియా విరివిగా లభించేవి. కైకలూరు, గుడివాడ, ఆకివీడు, ఏలూరు ప్రాంతాల స్థానిక అవసరాలకు పోగా.. రోజూ 40 నుంచి 50 టన్నులు పశ్చిమ బంగాలోని కొల్‌కతా తదితర ప్రాంతాలకు లారీల్లో తరలి వెళ్లేవి. రాష్ట్రంలో కూడా హైదరాబాద్, వరంగల్, తిరుపతి, కరీంనగర్ ప్రాంతాలకు రవాణా అవుతుండేవి. నేడు కొల్లేరు ప్రాంతంలో నల్లజాతి చేపల సంతతి గణనీయంగా తగ్గిపోయింది. ప్రస్తుతం కొల్లేరు ప్రాంతాల్లోని వ్యాపారుల నుంచి అయిదారు క్వింటాళ్లు మాత్రమే ఎగుమతి అవుతున్నాయి. కొల్లేరు సరస్సుతో పాటు కాలువులు, వరిపోలాల్లోని కుంటలు, చెరువులు, (మిగతా 23లో)

ఈనాడు క్లాసిఫైడ్స్ 14 TO 18 పేజీలలో


ప్రాణం తీసుకున్నాడు

మార్కులు రాలేదని విద్యార్థి ఆత్మహత్య

పట్నంబజారు, న్యూస్‌టుడే: పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని తీవ్ర మనస్థాపం చెందిన ఓ విద్యార్థి తన ఇంటిలో ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన ఇది శనివారం చోటుచేసుకుంది. పాతగుంటూరు పోలీసుల కథనం ప్రకారం... గుంటూరు నగరం పాతగుంటూరులోని క్రిస్టియన్‌పేటకు చెందిన ఎం.ప్రియతమ్ (20) ఒక ప్రైవేటు కళాశాలలో బి.ఫార్మసి 4వ సంవత్సరం చదువుతున్నాడు. మొదటి, రెండు సంవత్సరాల్లో మార్కులు తక్కువ వచ్చాయి. 4వ సంవత్సరం కూడా మార్కులు వస్తాయో రావో.. తాను ప్రాంగణ ఎంపికల్లో విజయం సాధిస్తానో లేదో అని ఆందోళన చెంది శనివారం తన ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉన్నత చదువులు చదివిస్తే ఇలా చేరాడని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుని కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాతగుంటూరు ఎస్.హెచ్.ఓ. బాలమురళీకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాయితీ పడలేదా... దిగులు అక్కర్లేదు...

వెంకట్రావు ఉద్యోగ రీత్యా తన కాపురాన్ని కర్నూలు నుంచి విజయవాడకు మార్చారు. తన కుటుంబంతో పాటే వంట గ్యాస్ కనెక్షన్ కూడా విజయవాడకు మార్చుకున్నారు. కొత్త ఏజెన్సీ నుంచి గ్యాస్ సిలెండరు తీసుకున్నారు. వారం అయినా బ్యాంకు ఖాతాలో రాయితీ సొమ్ము జమ పడలేదు. ఈ సమస్య ఒక్క వెంకట్రావుదే కాదు వేల మంది ఇదే తరహా సమస్యతో సతమతం అవుతున్నారు.



- బ్యాంకు ఖాతా, ఆధార్ అనుసంధానం సరిచూసుకోండి
- కొత్త ఖాతాలు తెరిచినవారికి ఎదురవుతున్న ఇబ్బంది
- గ్యాస్ వినియోగదారులకు ఏజెన్సీల సూచనలు

న్యూస్‌టుడే, హనుమాన్ జంక్షన్

వివిధ కారణాలతో ఊరు మారో, ఉద్యోగం మారో కొత్త బ్యాంకు ఖాతాలు తెరిచినవారికి రాయితీ జమ కావడం లేదని ఆందోళన చెందుతున్నారు. మీరు వంట గ్యాస్ సిలెండరు తీసుకొని నాలుగు రోజులు అయ్యిందా? అయినా మీ బ్యాంకు ఖాతాలో రాయితీ మొత్తం జమపడలేదా? కంగారు పడకండి. అనేక కారణాల వల్ల అలా జరగవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ కింది దశలలో మీ సమస్యకు పరిష్కారం సులువుగా లభిస్తుంది.

కృష్ణా గుంటూరు జిల్లాల్లో సుమారు 200 మంది గ్యాస్ ఏజెన్సీల పరిధిలో 23 లక్షల వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇండేను గ్యాసు సుమారు 11.5లక్షల (కృష్ణా 5.5లక్షలు, గుంటూరు 6లక్షలు) కనెక్షన్లు ఉండగా, భారత్, హెచ్‌పీ గ్యాస్ కలిపి మరో 11.5లక్షల కనెక్షన్లు ఉన్నాయి.

1 మీ గ్యాస్ రాయితీ మీకు చెందిన ఏ ఖాతాలో జమపడాలో నిర్ణయించుకొనే హక్కు మీకు ప్రస్తుతానికి లేదు. ప్రస్తుతం అమలులో ఉన్న సాంకేతిక విధానం ప్రకారం మీ అత్యంత తాజా బ్యాంకు ఖాతా, గ్యాస్ ఖాతాకు దానంతటదే జత పడిపోతుంది. మీకు రావాల్సిన గ్యాస్ రాయితీ దానంతట అదే కొత్త ఖాతాలో పడుతుంది. అంటే మీరు కొత్త ఉద్యోగంలో చేరి, దాని కోసం కొత్త బ్యాంకులో ఖాతా తెరచి, దాన్ని ఆధార్ లింక్ చేసి ఉంటే మీ రాయితీ సొమ్ము కోసం ఆ ఖాతాలో వెతకండి. కొత్తగా బ్యాంకు రుణం తీసుకుంటే ఆ రుణ ఖాతాను ఆధార్‌కు జత చేసి ఉంటారు. దానిలో ఆధార్ రాయితీ జమ అవుతుంది. కంప్యూటర్ రుణ ఖాతాకు, పొదుపు ఖాతాకు తేడా గుర్తించలేదు. ఉమ్మడి ఖాతాల్లో మాత్రం రాయితీ జమ పడదు. గ్యాస్ సిలిండర్ తీసుకున్న నాలుగు రోజులకు కూడా రాయితీ సొమ్ము జమపడకపోతే ఏదో తేడా ఉందన్నమాట.

2 కొత్త ఖాతాలో జమపడలేదు, అంతకు ముందు పడే పాత ఖాతాలోనూ జమపడకపోతే మీరు మీ గ్యాస్ ఏజెన్సీని సందర్శించాల్సిందే. వెళ్లేటప్పుడు మీ గ్యాస్ కార్డు, ఆధార్ కార్డు తప్పకుండా మీతో తీసుకెళ్లండి. గ్యాస్ ఏజెన్సీ వద్ద ప్రతి గ్యాస్ ఖాతాకి ఎప్పుడు, ఎంత ఏ బ్యాంకులో జమపడిందో వివరాలు ఉంటాయి. మీ బ్యాంకు ఖాతా నంబరు మాత్రం వాళ్లకు తెలియదు. చివరి నాలుగు అంకెలు మాత్రమే తెలుస్తాయి. వాళ్లు మీ రాయితీ ఏ ఖాతాలో పడిందో చెబుతారు. ఏ ఖాతాలోనూ పడకపోతే గ్యాస్ ఏజెన్సీ కంప్యూటర్‌లో ఎర్రర్ చూపిస్తుంది. అక్కడ ఎర్రర్ కనబడితే మీ ఆధార్ నంబరు సరిగ్గా నమోదయ్యిందో లేదో తనిఖీ చెయ్యమనండి. (ఆధార్ తప్పు పడితే ఒక్కసారి కూడా రాయితీ జమకాదు). ఆధార్ నంబరు సరిగ్గా నమోదైనా ఎర్రర్ వస్తుంటే మీరు బ్యాంకుకు వెళ్లాలి.

3 మీ బ్యాంకులో బ్యాంకు ఖాతాకి, ఆధార్‌కి జతపడిందో లేదో అడగాలి. ఒకసారి మీ ఆధార్ కార్డు తీసుకువెళ్లి మీ ఆధార్ నంబరు సరిగ్గా నమోదయ్యిందో లేదో తనిఖీ చెయ్యమనండి. అంకెలన్నీ సరిగ్గా ఉన్నా గ్యాస్ రాయితీ జమకాలేదంటే నెట్ వర్కింగ్ వ్యవస్థలో లోపాల వల్ల అలా జరిగి ఉండవచ్చు. మీ సమస్య బ్యాంకు ఉద్యోగికి చెప్పి ఒకసారి మీ ఖాతాకు ఆధార్‌ను డీలింక్ చేసి, మళ్లీ లింక్ చేయమనండి. అంతే సమస్య పరిష్కారం అయినట్లే. ఎర్రర్ వచ్చిన ఖాతాల రాయితీ పరిస్థితిని వారానికి ఒకసారి సమీక్షిస్తారు. కనుక మీ రాయితీ సొమ్ము ఒక వారంలో ఖాతాలో జమపడుతుంది.

రైతుల ప్రయోజనాలను విస్మరిస్తున్న ప్రభుత్వం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు



నందిగామ ఉమా కాలనీలో మహిళలతో మాట్లాడుతున్న మధు

నందిగామ, పొక్కునూరు, ముప్పాళ్ల(చందర్లపాడు), నవాబుపేట(పెనుగంచిప్రోలు), న్యూస్‌టుడే: రైతుల ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక మాట చెప్పి అధికారంలోకి రాగానే మరోలా వ్యవహరిస్తున్న తెదేపా ప్రభుత్వం అన్నదాతలకు తీరని ద్రోహం చేస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి. మధు విమర్శించారు. నందిగామ, చందర్లపాడు మండలం పొక్కునూరు, చందర్లపాడు, ముప్పాళ్ల, పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో రైతులను కలిసి మాట్లాడారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రతిపక్షంలో ఉన్నపుడు పూర్తిగా సుబాబుల్ రైతుల సమస్యలతోనే గడిపారన్నారు. పేపరు కంపెనీలు బకాయిల చెల్లించాలని అనేక మార్లు రైతులు చేసిన ఆందోళనల్లో పాల్గొని అప్పటి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారని గుర్తు చేశారు. అధికారం చేపట్టగానే పూర్తిగా రైతులను విస్మరించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న రోజువారీ ఖర్చులో రూ.10 కోట్లు మొత్తం ఏపాటిదని ప్రశ్నించారు. సుబాబుల్ బకాయిలు, కర్ర కొనుగోళ్ల విషయమై వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడానని, సోమవారం ఆయన్ను కలిసేందుకు అనుమతించారని తెలిపారు. ఆ తర్వాత రైతులతో కలిసి జాతీయ రహదారి దిగ్బంధం చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. చందర్లపాడు మండలం కాసరబాద సమీపంలో ఎత్తిపోతల పథకం వద్దకు వెళ్లి కృష్ణా నదిని పరిశీలించారు. జల రవాణా పేరుతో నదిలో డ్రెడ్జింగ్ పనులు చేపట్టడం వల్ల ఎత్తిపోతల పథకాలకు నీరందని పరిస్థితి నెలకొందన్నారు. ప్రత్నామ్నాయంగా నదిలో చందర్లపాడు మండలం వైపు సప్లయి ఛానల్ తీయించి సమస్య పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కరించకుండా డ్రెడ్జింగ్ పనులు చేపడితే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఉమా కాలనీలో ఇళ్ల తొలగింపుపై ఉద్యమం

నందిగామ: నందిగామ ఉమా కాలనీలో ఇళ్లు తొలగించి జీ+3 అపార్టుమెంట్లు నిర్మించాలనే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ప్రత్యక్ష ఉద్యమం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు పిలుపునిచ్చారు. శనివారం ఆయన ఉమా కాలనీలో పర్యటించారు. బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ప్రభుత్వం, పాలకుల నిర్ణయానికి వ్యతిరేకంగా సోమవారం నుంచి ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. తహశీల్దారు కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేయాలన్నారు. కాలనీలో బాధితులు రిలే నిరాహార దీక్షలు చేయాలని, తర్వాత నాయకులు గోపాల్, ఖాసీం నిరవధిక నిరాహార దీక్ష చేస్తారని తెలిపారు. తెదేపా అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు అవుతున్నా, ఒక్క ఇల్లు నిర్మించలేదని విమర్శించారు. ఎన్నికలు వస్తుండటంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హడావుడిగా ఇళ్ల నిర్మాణాలను అక్కడక్కడ చేయాలని భావిస్తున్నారని చెప్పారుఈ కార్యక్రమాల్లో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.కేశవరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి కృష్ణ, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి కోట బుచ్చయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ, యార్లగడ్డ జోయ, చుండూరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 84, రిటైల్ ధర - 99, చికెన్ విత్ స్కిన్ -139, చికెన్ స్కిన్‌లెస్ - 163
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 91, 99, 110 చికెన్ విత్ స్కిన్- 176, చికెన్ స్కిన్‌లెస్- 186

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

నిర్మాణంలో పచ్చదనానికి ప్రాధాన్యం

ఆ ఇల్లే ఓ నందనవనం..

ఆటోనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే

ప్రకృతిని చూసి పరవశించని హృదయం ఉండదు. ఆ ప్రకృతి ఒడిలో కొద్ది సేపు సేద తీరాలని, పచ్చటి సోయగాలను చూస్తూ గడిపేయాలని మనస్సు ఉవ్విళ్లూరుతుంది. ఆ ప్రకృతి సోయగాన్ని ఆస్వాదించాలంటే పల్లెటూళ్లకో, పొలాలకు వెళ్లనవసరం లేదు. ప్రకృతి పట్ల ప్రేమ, పచ్చదనం పట్ల అభిరుచి ఉంటే చాలు.. పచ్చటి మొక్కలతో మన ఇంటిని కూడా నందనవనాన్ని తలిపించే బృందావనంగా మార్చుకోవచ్చని నిరూపిస్తున్నారు నగరానికి చెందిన దంపతులు. కాంక్రీట్ జంగిల్‌గా మారిన నగరంలో కొద్ది ఖాళీ స్థలం కూడా వదలకుండా నిర్మాణాలు చేస్తున్న తరుణంలో.. పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇచ్చేలా.. ప్రత్యేకంగా డిజైన్ చేయించుకొని.. ఇంటిని నిర్మించుకున్నారు. ఆ ఇంటికో ప్రత్యేకతను తీసుకొచ్చారు.





మూడు అంతస్తుల్లోనూ ఆహ్లాదకరమే..

వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన డాక్టర్ ఉప్పలపాటి వెంకటరమణ పాఠశాల విద్య అంతా ప్రకాశం జిల్లా ధూపాడులోనే చేశారు. బాల్యం అంతా పచ్చని పొలాలు, పచ్చిక బైళ్లు, పచ్చటి చెట్ల మధ్యే సాగడంతో.. వాటి పట్ల ఇష్టం పెరిగింది. మనిషికి జీవనాధారమైన ప్రాణవాయువును అందించడంతో పర్యావరణాన్ని పరిరక్షించే మొక్కలు, చెట్ల పట్ల ప్రేమను పెంచుకున్నారు. వైద్యుడిగా స్థిరపడిన తరువాత విజయవాడలో తన నివాసంలో మొక్కలు పెంచేవారు. కొత్తగా నిర్మించుకునే ఇంటిలో ఎటు చూసినా పచ్చదనం కనిపించేలా ఉండాలనుకున్నారు. తమ అభిరుచికి అనుగుణంగా.. మూడు దశల్లో పచ్చదనం ఉండేలా ప్రత్యేకంగా డిజైన్ చేయించుకొని గాయత్రీనగర్‌లో ఇంటిని నిర్మించుకున్నారు డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ మాధవి దంపతులు.

విజయవాడ గాయత్రీనగర్‌లోకి వెళ్లగానే మన చూపు ఆ ఇంటి దగ్గరే ఆగిపోతుంది. ఇంటి ప్రహరీ చుట్టూ ఉన్న పచ్చటి మొక్కలు.. ఇంటిపై అంతస్తులో పెంచుతున్న వివిధ రకాల మొక్కలు.. పచ్చటి సోయగాలు కనిపిస్తుంటాయి. ఆ రోడ్డులో వెళ్తున్న వారెవరైనా ఒక్క క్షణం ఆగి.. ఆ పచ్చదనపు శోభను తిలకించక మానరు. తమ ఇంటిలోనే కాదు.. ఇంటి ఎదురుగా రోడ్డుకు ఇరువైపులా పచ్చదనం కనిపించాలని మొక్కలు నాటారు. ఆ ఇంట్లో అడుగుపెట్టగానే ముందుగా స్వాగతం పలికేవి, పలకరించేవి పచ్చటి మొక్కలే. వెలకట్టలేని ప్రాణవాయువును అందించే మొక్కలంటే తమకు ఎంతో ప్రాణమని అంటున్నారు.. అందమైన బృందావనాన్ని నిర్మించుకున్న డాక్టర్ ఉప్పలపాటి వెంకటరమణ, డాక్టర్ మాధవి దంపతులు. వృత్తిపరంగా వైద్యులు కావడం.. ప్రకృతిలోని సుగుణాలు.. పచ్చటి మొక్కల వల్ల కలిగే మేలు గ్రహించి పచ్చదనంతో తమ ఇంటిని తీర్చిదిద్దుకున్నారు.



మేడపైన పెంచుతున్న కూరగాయల మొక్కలు

ఇల్లంతా పచ్చదనం..

మూడు అంతస్తుల్లోను పచ్చదనంతో తీర్చిదిద్దారు. మొదటి అంతస్తులో ఇనుప ఫ్రేమ్‌కు ఖానాల్లా చేసి, వాటిపై గ్రానైట్ రాళ్లు అమర్చి, అందులో వివిధ రకాల మొక్కల కుండీలను పెట్టారు. రోడ్డు మీద నడిచి వెళ్లేవారందరికీ ఈ పూలకుండీలన్నీ అందంగా, ముచ్చటగా కనిపిస్తుంటాయి. రోగనిరోధకశక్తి పెంచడంలో, జీర్ణశక్తికి దోహదపడే కలబంద, దోమలు రాకుండా ఉండేందుకు, కిడ్నీ సమస్యలకు, శ్వాస సంబంధ సమస్యలను నివారించేందుకు ఉపయోగపడే తులసి మొక్కలు, ఎముకలు పటిష్టతకు వినియోగించే నల్లేరు మొక్కలు పెంచుతున్నారు. రెండో అంతస్తులో కార్పెట్ గ్రాస్‌తో లాన్‌ను ఏర్పాటు చేసి, దాని చుట్టూ పెద్ద మొక్కలు పెట్టారు. శ్లాబ్‌పై మట్టివేసి, అందులో కార్పెట్ గ్రాస్‌ను పెంచుతున్నారు. మూడో అంతస్తులో ఎడీనియం, పుడిక్, బొన్సాయి, నందివర్ధనం, గోవర్ధనం, రాధా మనోహరం, మల్లి, సన్నజాజి, నైట్ క్వీన్, దేవ గన్నేరు, మందార, మర్వ, మల్లె, గులాబి, చామంతి, అత్తిపత్తి ఇలా.. విభిన్న జాతుల మొక్కలను పెంచుతున్నారు.

సూర్యరశ్మి.. వర్షపు నీరు ఇంట్లో పడేలా..

పూర్వం గ్రామీణ ప్రాంతాలు.. పల్లెల్లో మండువా తరహాలో ఇళ్లను నిర్మించుకున్నారు. ఇంటి మధ్యలో ఖాళీని వదిలి సూర్య రశ్మి, వర్షపు నీరు పడేలా నిర్మించేవారు. మండువా తరహాలో ఆధునిక శైలిలో భవనాన్ని నిర్మించారు. సూర్యరశ్మి నేరుగా పడి, ఆ వెలుతురు ఇల్లంతా ప్రకాశిస్తుంది. పగటి పూట లైట్లు వేయాల్సిన పని ఉండదు. వర్షం కూడా నేరుగా ఇంట్లో పడుతుంది. మొక్కలపై పడి ఆకులపై నుంచి జాలువారే వర్షపు నీటిని ఇంటిలో కూర్చొనే వీక్షిస్తూ.. ప్రకృతి అందాలను ఆస్వాదించేలా అందంగా తీర్చిదిద్దారు. చుట్టూ పెద్ద, పెద్ద అపార్టుమెంట్లు, భవనాలు నడుమ పచ్చదనంతో నిండిన భవనం చూపరులను ఆకట్టుకుంటుంది.

కూరగాయల మొక్కలు పెంపకం..

ఉద్యానవన శాఖ సహకారంతో భవనం మూడో అంతస్తులో తోటకూర, గోంగూరు, పాలకూర, వంకాయలు, దొండకాయలు, బెండకాయలు, టమాటా ఇలా వివిధ రకాల కూరగాయలను పెంచుతున్నారు. సేంద్రియ పద్ధతిలో వీటిని సాగు చేస్తున్నారు. ఎటువంటి రసాయన ఎరువులను వీటికి వినియోగించడం లేదు. చీడపీడలు వస్తే వేపాకు రసం చల్లుతున్నారు. వైద్య దంపతులు ఉదయం ఒక గంట, సాయంత్రం పూట ఒక గంట సేపు మొక్కల కోసం సమయాన్ని కేటాయిస్తున్నారు. పచ్చదనాన్ని చూస్తూ.. మొక్కల మధ్య కొంత సమయాన్ని గడిపితే మనసంతా ఆహ్లాదంగా ఉంటుందని, ఒత్తిడి పోయి, ఉత్తేజం, సంతోషం కలుగుతాయని డాక్టర్ వెంకటరమణ చెబుతున్నారు.



బంగారు గొలుసు బహూకరణ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ శ్రీమాణిక్యాంబ అమ్మవారికి ఓ భక్తురాలు సుమారు రూ. 1.04 లక్షల విలువ చేసే బంగారు గొలుసును శనివారం బహూకరించారు. కృష్ణా జిల్లా మాచవరానికి చెందిన మహిళ అయ్యగారి భాస్కరం దీనిని శనివారం ఆలయ ఈవో చలపతిరావుకు అందించారు. రూ. 11,116 నగదును అన్నదానానికి విరాళంగా ఇచ్చారు.

11 అడుగుల తోటకూర చెట్టు



ఘంటసాలలో 11 అడుగులు ఎత్తు పెరిగిన తోటకూర మొక్క

ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాలలో ఒక తోటకూర మొక్క చెట్టులా పెరిగి చూపరులను ఆశ్చర్య పరుస్తోంది.. గ్రామానికి చెందిన రేడియో కళాకారుడు బలే వెంకటేశ్వరరావు-రాజ్యలక్ష్మిల ఇంటి పెరటిలో నాటిన తోటకూర మొక్క భారీ కాండంతో ఏకంగా 11 అడుగుల ఎత్తు పెరిగి చెట్టులా కనిపిస్తోంది. నాలుగు నెలల కిందట వెంకటేశ్వరరావు మచిలీపట్నం నర్సరీ నుంచి తోటకూర విత్తనాలు తెచ్చి పెరిట్లో నాటారు. దీనిపై కృషివిజ్ఞానకేంద్రం ఉద్యాన వన శాస్త్రవేత్త డాక్టర్ వి. మంజువాణి వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా జన్యుపరమైన కారణాలతో అరుదుగా మొక్కలు ఇలా పెరగుతాయన్నారు.

28 నుంచి దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్



వివరాలు తెలుపుతున్న రాష్ట్ర సెపక్ తక్రా సంఘం కార్యదర్శి జి.శ్రీనివాసులు, జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పువ్వాడ బాలమురళీకృష్ణ, సింహాద్రి రమేష్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఈ నెల 28వ తేదీ నుంచి మూడు రోజుల పాటు విజయవాడలోని దండమూడి రాజగోపాలరావు నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో 5వ దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సీనియర్స్ (స్త్రీ, పురుషుల) సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర సెపక్ తక్రా సంఘం ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌లో రెండో సారి దక్షిణ భారత సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి, గోవా జట్లు పాల్గొంటాయని చెప్పారు. టీమ్, రెగో, డబుల్ అంశాల్లో లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో ఈ పోటీలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా సెపక్ తక్రా సంఘం అధ్యక్షుడు పువ్వాడ బాలమురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి సింహాద్రి రమేష్ పాల్గొన్నారు.

ఎల్ఎల్ఎం ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్య కేంద్రం మే నెలలో నిర్వహించిన ఎల్ఎల్ఎం ఫలితాలు విడుదలయ్యాయి. మార్కులు జాబితా, ఇతర వివరాలను దూరవిద్య కేంద్రం అంతర్జాలంలో ఉంచినట్లు ఉపరిజిస్ట్రార్ భవనం ఆంజనేయరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పునర్ మూల్యాంకన కోసం ఒక్కో పేపరుకు రూ. 960లను సెప్టెంబరు ఏడో తేదిలోపు చెల్లించాలని సూచించారు.

ఆత్మీయ సత్కారం



ప్రజలకు అభివాదం చేస్తున్న వెంకయ్యనాయుడు

మంగళగిరి, న్యూస్‌టుడే: ఉపరాష్ట్రపతికి వెంకయ్యనాయుడుకు రాజధాని అమరావతిలో ఘనమైన ఆతిథ్యం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున జరిగిన సన్మాన కార్యక్రమం ఆసాంతం తెలుగుదనం ఉట్టిపడేలా సాగింది. తెలుగుగడ్డపై పుట్టిన తనకు ఉపరాష్ట్రపతిగా దక్కిన గౌరవం ఒక ఎత్తైతే అచ్చ తెలుగులో మాట్లాడుతూ వేదికపైన వారంతా ఆప్యాయతతో తనను చూడటం మరింత ఆనందాన్ని ఇచ్చిందని వెంకయ్యనాయుడు మురిసి పోయారు. గుంటూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని ఇంజినీరింగ్ విద్యార్థులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సభా వేదిక వద్దకు ఉపరాష్ట్రపతి చేరుకోగానే విద్యార్థులు ఆనందంతో కేరింతలు కొడుతూ స్వాగతం పలికారు. వెంకయ్య ప్రసంగం వినేందుకు యువత ఉత్సాహం చూపారు. ఉదయం పదిగంటలకే విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి తరలి వచ్చారు. వెలగపూడి సచివాలయం వద్ద పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మంగళగిరి, ఉండవల్లి కూడలి నుంచి వచ్చే రహదారుల్లో అడుగడుగునా బాంబు స్క్వాడ్ తనిఖీలు నిర్వహించింది.

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కోసం వచ్చిన హెలికాప్టర్లు



బెటాలియన్ సిబ్బంది సాదర స్వాగతం

మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసు 6వ బెటాలియన్ పోలీసు బ్యాండ్‌తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి వెంకయ్యనాయుడు గౌరవందనం స్వీకరించారు. బెటాలియన్ నుంచి వచ్చిన 110 మంది సిబ్బంది, బ్యాండ్ సిబ్బంది ముందుగానే నిర్దేశించిన ప్రాంగణంలో సిద్ధంగా ఉన్నారు. డీజీపీ నండూరి సాంబశివరావు ప్రత్యేక పోలీసు బెటాలియన్ డి. ఐ. జి. గోగినేని విజయకుమార్, కమాండెంట్ బత్తుల శ్రీరామమూర్తికి పలు సూచనలు చేశారు.

అచ్చమైన తెలుగులోనే ప్రసంగాలు

వేదికపై ప్రభుత్వ ప్రధానకార్యదర్శి దినేష్‌కుమార్‌తో పాటు ప్రతి ఒక్కరు తెలుగులోనే ప్రసంగించారు. తొలుత ప్రభుత్వ ప్రధానకార్యదర్శి దినేష్‌కుమార్ స్వాగతం పలుకుతూ తెలుగులో ప్రసంగించగా, గవర్నర్ నరసింహన్ కూడా తెలుగులోనే ప్రసంగించారు. ప్రతి ఒక్కరు తెలుగులోనే ప్రసంగించటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్వయం చెప్పారు.

రహదారి పొడవున భద్రతా ఏర్పాట్లు

సభ జరిగే ప్రాంతానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో విద్యార్థులు తీసుకువచ్చిన బస్సులకు పార్కింగ్ ఇచ్చారు. మంగళగిరి, ఉండవల్లి వరకు రహదారి పొడవునా పోలీసులు రక్షణ ఏర్పాట్లు చేశారు. సభా ప్రాంగణం ద్వారాల వద్ద డీఎస్పీ.స్థాయి అధికారి బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



ఉపరాష్ట్రపతి సభకు వస్తున్న రాష్ట్రమంత్రి పరిటాల సునీత, పీతల సుజాత



ఉపరాష్ట్రపతి ప్రసంగం వినటానికి వస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థినులు

అలరించిన కూచిపూడి నృత్యం

తుళ్ళూరు,న్యూస్‌టుడే: భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడికి శనివారం జరిగిన పౌరసన్మాన సభలో ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్యాలు సభికులను అలరించాయి. రాజధాని నిర్మాణానికి మనస్ఫూర్తిగా భూములను ఇచ్చిన రైతులను కాంపిటెంట్ అథారిటీ అధికారులు సాదరంగా ఆహ్వానించారు. ఉపరాష్ట్రపతి హోదాలో తొలిసారిగా వచ్చిన వెంకయ్యనాయుడిని రాజధాని రైతులు ఘనంగా స్వాగతం పలికారు.





కూచిపూడి నృత్యాలను ప్రదర్శిస్తున్న కళాకారిణిలు, నృత్యాలను తిలకిస్తున్న రాజధాని రైతులు

సుబ్రహ్మణ్యేశ్వరునికి బంగారు తాడు



బంగారు మంగళసూత్రాల తాడును సమర్పిస్తున్న కృష్ణారావు దంపతులు

మోపిదేవి(అవనిగడ్డగ్రామీణ),న్యూస్‌టుడే: శ్రీ వల్లీదేవ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి హైదరాబాద్‌కు చెందిన జి.కృష్ణారావు దపంతులు 119 గ్రాముల బంగారు మంగళసూత్రాల తాడును శనివారం ఆలయ పర్యవేక్షకుడు మధుసూదనరావు ద్వారా అందజేశారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి విశేష పూజలు చేయించారు. నాగపుట్టలో పాలు పోశారు.

జగన్మాత సేవలో గవర్నర్ నరసింహన్



గవర్నరు నరసింహన్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న పాలకమండలి సభ్యులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను గవర్నరు నరసింహన్ శనివారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనకు ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. పాలకమండలి సభ్యులు జి. పద్మశేఖర్, వి. శంకర్‌బాబు, బి. ధర్మారావు, కె. సూర్యలత ఆయనకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. పశ్చిమ జోన్ ఏసీపీ రామకృష్ణ పర్యవేక్షణలో సీఐలు కాశీవిశ్వనాథ్, దుర్గారావు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డీసీపీ క్రాంతి రాణా, ఏఈవోలు అచ్యుతరామయ్య, తిరుమలరావు, ప్రసాద్, అర్బన్ తహశీల్దారు శివరావు పాల్గొన్నారు

దుర్గమ్మ అలంకరణకు పది రంగుల పట్టు చీరలు



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై హేవళంబినామ సంవత్సరంలో సెప్టెంబరు 21 నుంచి 30వ తేదీ వరకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దసరా శరన్నవ రాత్రోత్సవాల్లో జగన్మాత దుర్గమ్మ అలంకరణకు పది రోజులు పది రంగుల పట్టు చీరలను అలంకరించాలని నిర్ణయించారు. 21న దుర్గమ్మను స్వర్ణకవచాలంకృత దుర్గాదేవిగా అలంకరిస్తారు. గతంలో కవచం అసంపూర్ణంగా ఉండటంతో బంగారు వర్ణం చీరను స్వర్ణకవచాలంకృత దుర్గాదేవి అలంకారానికి వినియోగించేవారు. గత సంవత్సరం దాత రూ.4 కోట్లు వెచ్చించి కవచం, అభయ హస్తాలు, ఆయుధాలను బంగారు తాపడం చేయించారు. దీంతో సంపూర్ణ కవచం, ఆభరణాల అలంకరణలో అమ్మ భక్తులకు దర్శనమిస్తుంది. 22న అమ్మవారు బాలా త్రిపుర సుందరీదేవిగా దర్శనమిస్తుంది. ఆ రోజున లేత పింక్ రంగు చీరలతో అలంకరణ చేస్తారు. 23న గాయత్రీదేవిగా దుర్గమ్మ దర్శనమిస్తుంది. ఆ రోజున నారింజ పండు రంగు చీరెలతో అలంకరణ చేస్తారు. 24న అన్నపూర్ణాదేవిగా అమ్మవారిని దర్శించుకునే భక్తుల కోసం గంధపు రంగు చీరలను అలంకరణకు వాడుతారు. 25న లలితాత్రిపుర సుందరీ దేవిగా అమ్మ దర్శనమిస్తుంది. అమ్మవారిని బంగారు వర్ణం రంగు చీరెలతో అలంకరిస్తారు. 26న మహాలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చే అమ్మవారికి గులాబీ రంగు చీరెలతో అలంకరణ చేస్తారు. 27న సరస్వతీదేవి అలంకరణను పురస్కరించుకొని శ్వేత వర్ణ చీరలతో అలంకరణతో పాటు స్వర్ణ వీణను ధరించి అమ్మవారు భక్తులకు దర్శనమిస్తుంది. 28న కనకదుర్గగా దుర్గమ్మ దర్శనమిస్తుంది. ఎరుపు రంగు పట్టుచీరలతో అలంకరణ చేస్తారు. 29న అమ్మవారు మహిషాసురమర్థినిగా దర్శనమిస్తుంది. ఆ రోజున గోధుమ రంగు చీరలతో అలంకరణ ఉంటుంది. 30న జగన్మాతను శ్రీరాజరాజేశ్వరి దేవి అలంకరణ చేస్తారు. ఆకుపచ్చ రంగు చీరలను అలంకరణకు వినియోగిస్తారు. దేవస్థానం వైదిక కమిటీ సూచనల మేరకు సంబంధిత అలంకరణకు తగిన విధంగా ఉన్న పట్టు చీరలను మాత్రమే అమ్మవారి అలంకరణకు వినియోగిస్తారు. దాతల నుంచి స్వీకరించిన పట్టు చీరలతోపాటు అవసరమైతే దేవస్థానం కూడా నాణ్యత కలిగిన సంబంధిత రంగుల చీరలను కొనుగోలు చేసి అలంకరణ చేయడం ఆనవాయితీగా వస్తోంది.

ఆర్జిత సేవల ధరలు యథాతథం : దసరా ఉత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై ఏటా నిర్వహించే ప్రత్యేక కుంకుమార్చన, విశేష చండీ హోమం టిక్కెట్ల ధరలు యథాతథంగా ఉంచాలని పాలకమండలి సభ్యులు భావిస్తున్నారు. గత ఏడాది ప్రత్యేక కుంకుమార్చన టిక్కెట్టు ధరను రూ.5 వేల నుంచి రూ.3 వేలకు తగ్గించారు. ప్రత్యేక చండీ హోమం టిక్కెట్టు ధరను రూ.4 వేలు. ఈ సంవత్సరం కూడా వాటి ధరల్లో మార్పులు లేకుండా యథాతథంగా కొనసాగించాలని పాలకమండలి సభ్యులు భావిస్తున్నారు. దర్శనం టిక్కెట్టు గత ఏడాది రూ. 100 నుంచి ఏకంగా రూ.300 చేశారు. దానిని రూ.150కి తగ్గించాలన్న పాలకమండలి ప్రతిపాదన ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్దకు చేరింది.

27న పట్టువస్త్రాల సమర్పణ : దసరా ఉత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సెప్టెంబరు 27న సమర్పిస్తారు. దసరా ఉత్సవాల తొలి రోజున విజయవాడ నగర పోలీసు కమిషనరు పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. 30న గంగాపార్వతీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులను అలంకరించిన హంస వాహనంలో ఉంచి కృష్ణానదిలో తెప్పోత్సవం నిర్వహిస్తారు. అనంతరం ఉత్సవమూర్తులను ఊరేగింపుగా బ్రాహ్మణవీధిలోని జమ్మిదొడ్డి వద్దకు తీసుకువస్తారు. వన్‌టౌన్ స్టేషను అధికారి దంపతుల చేతుల మీదుగా శమీ పూజ నిర్వహిస్తారు.



విభిన్న రుచులు.. ఆకట్టుకునే వంటకాలు

రెస్టారెంట్లకు పెరుగుతున్న ఆదరణ

ఆధునిక జీవనశైలిలో చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు కాలంతో పాటు పరుగెడుతున్నారు. ఉదయం నిద్ర లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు చదువు, ఉద్యోగం, వ్యాపారం అంటూ తీరిక లేకుండా గడుపుతున్నారు. కుటుంబ సమేతంగా కూర్చొని మాట్లాడుకోవడం, కలిసి భోజనం చేయడం, సరదాగా గడపడం అరుదైపోయింది. ఒకరు ఇంట్లో ఉంటే.. మరొకరు ఉండని పరిస్థితి. అందరూ ఒకే చోట ఇంట్లో ఉండేది వారాంతాల్లోనే. ఆ వారాంతాల్లో కుటుంబ సమేతంగా బయటకు వెళ్లి తమకు నచ్చిన భోజనం ఆర్డర్ చేసుకొని.. సంతోషంగా గడిపేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తున్నారు. సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు కూడా రెస్టారెంట్లకు వెళ్లి విభిన్న రకాల రుచులను ఆరగించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో నవ్యాంధ్ర రాజధాని ప్రాంతమైన విజయవాడలో రెస్టారెంట్లు పెరిగాయి.. వాటికి ఆదరణ కూడా పెరుగుతోంది.

ఇంట్లో ప్రతి రోజు ఒకే రకమైన వంటకాలు.. కూరలు తిని బోర్ కొట్టిన ప్రజలకు.. కొత్త రుచులను ఆస్వాదించాలనుకే వారికి సరికొత్త వంటకాలతో ఆహ్వానం పలుకుతున్నాయి రెస్టారెంట్లు. పెద్ద, పెద్ద హోటళ్లకు వెళ్లి విందు ఆరగించే స్థోమత అందరికీ లేకపోవడం.. రెస్టారెంట్లు సామాన్యులకు, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండడం.. పెద్ద హోటల్స్‌కు తీసిపోని విధంగా వంటలు.. సేవలు అందిస్తుండడంతో నగర వాసులు వీటి పట్ల మక్కువ చూపిస్తున్నారు. మెనూ మారుస్తూ సరికొత్త వంటకాలను నగరవాసులకు రుచి చూపిస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన వంటకాలను భోజన ప్రియులకు అందుబాటులో ఉంచుతుండడంతో లొట్టలు వేసుకుంటూ ఆరగిస్తున్నారు. పండగలు, ప్రత్యేక దినాల్లో కూడా ఆఫర్లు, రాయితీలు, సరికొత్త వెరైటీ వంటకాలతో రెస్టారెంట్లు సిద్ధమవుతున్నాయి. మాంసాహార, శాఖాహార వంటకాల్లో ఉన్న విభిన్న రకాల వంటలను నగరవాసులకు పరిచయం చేస్తున్నారు. రాజధాని నగరం అయిన తరువాత దూర ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన వారి సంఖ్య పెరిగింది. వారంలో ఆరు రోజులు కష్టపడి పని చేసేవారు, చదువులో తలమునకలయ్యేవారు, ఇంట్లో వంట చేసుకునే బ్యాచిలర్లు వారాంతంలో మాత్రం స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి షాపింగ్, సినిమాలు, షికార్లతో రోజంతా ఉత్సాహంగా గడుపుతున్నారు. మధ్యాహ్నం, రాత్రి భోజనం బయట రెస్టారెంట్లలోనే చేస్తున్నారు. దీంతో వారాంతాల్లో రెస్టారెంట్లు కిటకిటలాడుతున్నాయి. ప్రజల అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేక వంటకాలతో నిర్వాహకులు కూడా భోజన ప్రియులను ఆకట్టుకున్నారు. రెస్టారెంట్లలో తయారు చేస్తున్న వంటలు రుచికరంగా ఉండడం, మెరుగైన సేవలు లభిస్తుండడంతో, కొంత మంది రెగ్యులర్ కస్టమర్లుగా మారిపోతున్నారు.

గన్నవరం

వినాయకా..

విఘ్నాలు తొలగించుమా

కొలువుదీరిన గణ నాథుడు →



ఘనంగా చవితి ఉత్సవాలు

గ్రామాల్లో పండుగ సందడి

వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఉత్సవ పందిళ్లు వేసి గణనాథుడ్ని ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. మండపాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు విఘ్నేశ్వరుడ్ని త్రికరణ శుద్ధిగా పూజించారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, గన్నవరం, హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, హనుమాన్‌జంక్షన్, ఎనికేపాడు, ఉంగుటూరు, విజయవాడ గ్రామీణం



వీరవల్లి వేణుగోపాలస్వామి ఆలయం వద్ద వినాయకుడికి పూజలు



వీరవల్లిలో పూజలు చేస్తున్న సర్పంచి కృష్ణప్రసాద్, జడ్పీటీసీ జ్ఞానమణి



రంగన్నగూడెం గ్రామ వేడుకల్లో ఆళ్ల గోపాలకృష్ణ, ఇతర ప్రముఖులు పూజల్లో పాల్గొన్నారు



ఉమామహేశ్వరపురంలో...



పెరికీడులో ఉత్సవ పందిరిలో..



రేమల్లెలో భక్తుల పూజలు



ఉంగుటూరులో ...



రాయనగర్‌లో శ్రీగణేష్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



మడిచర్లలో..



ప్రసాదంపాడు ఎస్ఈఆర్ సెంటర్‌లో..



రేమల్లెలో మోహన్ స్పింటెక్స్ వద్ద...



పి.నైనవరం గ్రామం రామాలయం కూడలిలో..



జంక్షన్ భారతీ విద్యాభవన్లో పూజలు చేస్తున్న విద్యార్థులు. వైకాపా నేత రామచంద్రరావు ఆధ్వర్యంలో ముఖ్యనాయకులు పూజల్లో పాల్గొన్నారు.



పాతగన్నవరంలో శ్రీగణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న భాజపా జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి దంపతులు



పాతగన్నవరంలో భక్తజన సందోహం



ఐటీపార్కు ఆవరణలో మట్టి వినాయకుడు



ఎనికేపాడులో నెమలివాహనంపై....



ప్రసాదంపాడులో..

గన్నవరం

గన్నవరంలో సినిమాలు

శ్రీవెంకటేశ్వర : వివేకం
శాంతి : జయ జానకి నాయక
జంక్షన్‌లో
కె.ఎస్.టాకీసు :జయజానకి నాయక
కృష్ణా : నేనే రాజు నేనే మంత్రి

గ్యాస్ సమాచారం

గన్నవరం హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 26వ తేదీ వరకు నమోదు చేసుకున్న వారికి మంగళవారం గ్యాస్ సరఫరా చేస్తారు. ఆన్‌లైన్ విధానంలో నమోదు చేసుకునే వారు 96660 23456కు ఫోన్ చేయాలి.

స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఉపరాష్ట్రపతి బస

ఆత్కూరు(ఉంగుటూరు),న్యూస్‌టుడే : మండల పరిధి ఆత్కూరు (విజయవాడ చాపట్టర్)స్వర్ణభారత్ ట్రస్ట్‌లో శనివారం రాత్రి ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు బసచేశారు. శనివారం ఉదయం గన్నవరం విమానాశ్రయం చేరుకున్న ఆయన.. రోడ్డు మార్గంలో ఆమరావతికి చేరుకున్నారు. అక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి నేరుగా గన్నవరం విమానాశ్రయం చేరుకుని అక్కడి నుంచి ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌కు వచ్చారు. ఆదివారం ట్రస్ట్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారు. వివిధ అంశాల్లో శిక్షణ పొందుతున్న యువతీ, యువకులకు అర్హత పత్రాలు అందజేస్తారు. ఈ సందర్భంగా శనివారం ట్రస్ట్‌కు చేరుకున్న ఆయన.. ఉన్నతాధికారులతో ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా.. ఉపరాష్ట్రపతి రాక సందర్భంగా ట్రస్ట్‌లో చేపడుతున్న ఏర్పాట్లను శనివారం సాయంత్రం కలెక్టర్ లక్ష్మీకాంతం, జేసీ-2 మార్కండేయులు, డీపీవో ఆనంద్‌బాబు, డీఎల్‌పీవో బాలస్వామి, ఆర్డీవో రంగయ్య తదితరులు పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముత్యాల శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో చర్చిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

గుర్తు తెలియని వృద్ధురాలు దుర్మరణం

వీరవల్లి(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : బాపులపాడు మండలం వీరవల్లి వద్ద 16వ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో గుర్తు తెలియని వృద్ధురాలు దుర్మరణం చెందింది. ఏఎస్సై సుందరరావు తెలిపిన వివరాల మేరకు.. సుమారు 60 సంవత్సరాల వయస్సున్న వృద్ధురాలు రోడ్డు దాటుతుండగా, గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈమె ఎవరన్నది ఆచూకీ తెలీయకపోవడంతో మృతదేహాన్ని గన్నవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి శవపరీక్షల అనంతరం అక్కడే భద్రపర్చారు. బంధువులెవరైనా వస్తే మృతదేహాన్ని అప్పగిస్తామని, లేకుంటే ఆదివారం తర్వాత అంత్యక్రియలు నిర్వహిస్తామని ఏఎస్సై తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం


కానుమోలు(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : నియోజకవర్గంలో మౌలిక వసతులు పెంచేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పేర్కొన్నారు. మునుపెన్నడూ లేని విధంగా రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి, నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. పల్లెల్లో అంతర్గత రహదారులు బాగుండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి వేల కి.మీ మేర సిమెంట్ రహదారుల నిర్మాణం చేపట్టారన్నారు. కానుమోలులో రూ.29 లక్షల వ్యయంతో 800 మీటర్ల మేర నిర్మించిన సీసీ రహదారి ప్రారంభోత్సవం, రూ.12.40 లక్షల వ్యయంతో 290 మీటర్ల మేర నిర్మించనున్న సీసీ రహదారికి శంకుస్థాపన, రూ.7.40 లక్షల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం, రూ.7.40 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచి కాటుమాల థెరిస్సా, తెదేపా మండల కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య, విజయ డెయిరీ డైరెక్టర్ చలసాని ఆంజనేయులు, మాజీ ఎంపీపీ తట్టి అర్జునరావు, మాజీ సర్పంచి దన్నే దుర్గారావు, నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు, అరిగెల రాజా, కాటుమాల గిరి, వివిధ గ్రామాల సర్పంచులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరణలో ఎమ్మెల్యే వంశీ

సమాజంలో మార్పుతేవడమే లక్ష్యం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : సమాజంలో సానుకూల మార్పులు తేవడమే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ సేవలు విస్తృత పరుస్తోందని జిల్లా లయన్స్ వైస్ గవర్నర్ అన్నపురెడ్డి కోటిరెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్‌జంక్షన్ గ్లోబల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం స్థానిక లయన్స్ సమావేశమందిరంలో నిర్వహించారు. కోటిరెడ్డి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో మెరుగైన ముందంజలో ఉన్నందుకు హనుమాన్‌జంక్షన్‌కు చెందిన లయన్స్ సభ్యులను అభినందించారు. లయన్ జిల్లా నాయకుడు పుట్టగుంట సతీష్ కుమార్ ఆధ్వర్యంతో నిర్వహించిన కార్యక్రమంలో తాడిరంగారావు నూతన అధ్యక్షునిగా, వీరమాచనేని సత్యప్రసాద్ ఉపాధ్యక్షునిగా కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసింది. పేదలకు స్వయం ఉపాధి కోసం బడ్డీ కొట్లు, తోపుడుబళ్లు అందించారు. లయన్స్ నాయకులు వీరమాచనేని రామబ్రహ్మం, వైపీసీ ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, నిరాహుల్ రావు తదితరులు పాల్గొన్నారు.



తోపుడు బళ్లు అందిస్తున్న లయన్స్ నేతలు

యువకుడి దుర్మరణం

రామవరప్పాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : రామవరప్పాడు పంచాయతీలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న రసూల్‌బి అనే మహిళ కొడుకు శుక్రవారం దుర్మరణం పాలయ్యాడు. షేక్ హుస్సేన్ (31) వ్యక్తి తాపీ పనులు చేస్తుంటాడు. ఆయన తల్లి, భార్య రామవరప్పాడు పంచాయతీలో పారిశుద్ధ్య పనులు చేస్తుంటారు. శుక్రవారం మధ్యాహ్నం వారికి భోజనం తీసుకెళ్లాడు. పారిశుద్ధ్య ట్రాక్టర్ ట్రక్కు పనిచేయకపోవటంతో మరమ్మతులు చేస్తున్నారు. సిబ్బంది హుస్సేన్‌ను సాయం కోరారు. ఈ సమయంలో ట్రక్కు అదుపుతప్పి అతని తలమీదుగా వెళ్లడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఉప సర్పంచి కొల్లా ఆనంద్ కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లింపులు చేయాలి

గన్నవరం, హనుమాన్‌జంక్షన్ : అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణం చెల్లింపులు జరపాలని బాధితుల సంఘం గౌరవాధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఇచ్ఛాపురంలో ప్రారంభమైన అగ్రిగోల్డ్ బాధితుల సంక్షేమయాత్ర శనివారం సాయంత్రం హనుమాన్‌జంక్షన్, తర్వాత గన్నవరం చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనలో ఆయన ప్రసంగించారు. అగ్రిగోల్డ్ మోసం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 20లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్లు బాధపడుతున్నారని ఆయన చెప్పారు. బాధితులకు చెల్లింపులు జరిపేందుకు ప్రభుత్వం తక్షణం ఏర్పాట్లు చేయకపోతే ఉద్యమం చేపడతామన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ, చైతన్య యాత్ర నాయకులు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, సీపీఐ జిల్లా నాయకులు సీహెచ్ కోటేశ్వరరావు, నార్ల వెంకటేశ్వరరావు, నియోజవకర్గ కార్యదర్శి కొండా వీరాస్వామి, నాయకులు ఉమామహేశ్వరరావు, స్థానిక అగ్రిగోల్డ్ బాధితులు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

పేద విద్యార్థులకు రగ్గులు పంపిణీ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : తమ కుమార్తె జన్మదినం సందర్భంగా అధ్యాపకులు జయరామారావు, వాణీబాల దంపతులు స్థానిక ఆదిత్య బధిరుల పాఠశాలకు చెందిన 35 మంది పేద విద్యార్థులకు రగ్గులు పంపిణీ చేశారు. శనివారం స్థానిక మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ జిల్లా నాయకులు మారబోయిన కోటేశ్వరరావు, అధ్యక్షులు పొట్లూరి శేషాచలం తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా మత్స్య కార సంఘం ఎన్నికలు

అజ్జంపూడి (గన్నవరం), న్యూస్‌టుడే : మండల పరిధిలోని అజ్జంపూడి గ్రామంలో చేపల చెరువుల సొసైటీ కమిటీల ఎన్నిక ప్రక్రియ శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు పటమట సురేష్ నేతృత్వంలో ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా ప్రత్తిపాటి జర్మియ, కార్యదర్శిగా తలారి లూర్ధయ్య, మరో 16 మంది సభ్యులను ఎంపికచేశారు. వీరికి గన్నవరం నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో ఎంపీపీ పట్రా కవిత, జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ, తెదేపా మండల అధ్యక్షులు పటమట సురేష్ తదితరులు శనివారం అభినందనలు తెలిపారు. అజ్జంపూడి ఎంపీటీసీ సభ్యులు గంటా జాన్, గ్రామపార్టీ అధ్యక్షుడు వియ్యపు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు జంగం మధు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చిక్కవరం, మెట్లపల్లి గ్రామాల్లో చేపల చెరువుల ఎన్నికలు ఆదివారం ఉంటాయని సురేష్ తెలిపారు.



సభ్యులను అభినందిస్తున్న కవిత, సురేష్

చిక్కవరం (గన్నవరం), న్యూస్‌టుడే : మండల పరిధి మెట్లపల్లి, చిక్కవరం గ్రామాల్లో మత్స్యకార సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమైయ్యాయి. శనివారం రాత్రి మెట్లపల్లిలో బ్రహ్మయ్యలింగం, సగ్గూరు ఆమని చెరువుల పరిధిలోని మత్స్యకార సంఘానికి ఎన్నిక నిర్వహించారు. తెదేపా అభ్యర్థులు కోంద్రు రవి, షేక్ మస్తాన్ అధ్యక్ష, కార్యదర్శిగా ఎంపికయ్యారు. చిక్కవరం మత్స్యకార సంఘం అధ్యక్షుడిగా లాము వెంకటస్వామి, పీకా రాజు కార్యదర్శిగా ఎన్నుకున్నారు. నూతన పాలకవర్గాన్ని ఎంపీపీ పట్రాకవిత, జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ, బ్రహ్మయ్యలింగం చెరువునీటి సంఘం అధ్యక్షుడు అన్నే లక్ష్మణరావు అభినందించారు.

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

వృక్షశాస్త్రం

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

ప్రతిభ

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజెల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్కల స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ- I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.

★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మోటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్ష శాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.

★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.


ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

Award, Reward మధ్య తేడా..?



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja staked Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was to be punished.
3) He is liable to be punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted to be a patriot.
2) You have to develop proper instructions to be given to it.
3) They are to be get the same place.
4) Two chlorine atoms has to be an s-p bond.
5) To be or not to be is the problem.
6) Do you like to be let alone?



7) Cause to be done.
8) Right to be elected and hold office.
9) If the United Nations is to be a universal organisation in the true sense.
10) Who are accepted to be a legal personality.
11) The proposition seems to be unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer

- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేక పోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are awards. Rewards are things given to people for their particular achievements.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja

Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) While her sister was singing, she was dancing.

Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.





అలరించిన నృత్యాలు

విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో శనివారం అన్నమయ్య పద నృత్య యజ్ఞం కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా కూచిపూడి నృత్యాలతో చిన్నారులు ఆకట్టుకున్నారు.

- ఈనాడు, విజయవాడ



ప్రతిభ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

పోర్టు రోడ్డు (మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని గుర్తింపు పొందిన విద్యాసంస్థలు, కేంద్రీయ విద్యాలయాలు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ విద్యాలయాల్లో ఈ ఏడాది నిర్వహించనున్న రాష్ట్రస్థాయి నేషనల్ టాలెంట్ సెర్చ్ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో దేవానందరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నవంబరు 5వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించనున్న ఈ పరీక్షలో 10వ తరగతి విద్యార్థులు మాత్రమే రాసేందుకు అర్హులన్నారు. పరీక్ష రుసుం రూ. 200, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అనంతరం చెల్లించవచ్చన్నారు. వచ్చే నెల 18వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని, 20వ తేదీలోపు చలానాలు కట్టాలని చెప్పారు. 22వ తేదీలోపు దరఖాస్తులు, చలానాలు ప్రధానోపాధ్యాయులంతా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అందజేయాలని స్పష్టం చేశారు. పూర్తి వివరాల కోసం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో గానీ, ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయపు వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. బీఎస్ఈఏపీ. ఓఆర్‌జీలో గానీ సంప్రదించాలని తెలిపారు.

పూర్వ విద్యార్థులంతా ఓ కుటుంబమే!

లయోల కళాశాలలో సందడిగా ఆత్మీయ సమావేశం

భారతీనగర్ (కరెన్సీనగర్), న్యూస్‌టుడే: ఒకే గూటి పక్షులు ఒకే చోటుకు చేరతాయనే నానుడి పూర్వవిద్యార్థుల సమ్మేళనంతో నిజమవుతుందని ఆంధ్రా లయోల కళాశాల పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో అన్నారు. లయోల ఇంజినీరింగ్ సీఎస్ఈ విభాగం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమావేశం శనివారం కళాశాలలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఫాదర్ రెక్స్ మాట్లాడుతూ పూర్వవిద్యార్థుల సంఘం ఒక సంస్థ కాదని, ఇది కుటుంబమని చెప్పారు. కళాశాల డైరెక్టర్ ఫాదర్ ఫ్రాన్సిస్ జేవియర్, ప్రిన్సిపల్ ఒ. మహేష్‌లు మాట్లాడుతూ ఎంత ఎత్తుకెదిగినా విద్యాబుద్ధులు నేర్పిన కళాశాలను గుర్తు పెట్టుకోవాలన్నారు. సీఎస్ఈ విభాగాధిపతి కె. ప్రశాంతి జాస్మిన్, ఆచార్యులు డాక్టర్ ఎ. శ్రీనివాసరావు, ఎ. శివరామకృష్ణ పర్యవేక్షించారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు, అతిథులు

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, కార్మిక చట్టాల సవరణ, పన్నుల విధింపుపై ఐక్యంగా పోరాడాలని దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం(పీడీఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. దేశంపై జీఎస్టీ ప్రభావం అనే అంశంపై శనివారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జీఎస్టీ విధానం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు భారమని ఇదంతా ప్రపంచ బ్యాంకు విధానాలలో భాగమేనని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరాచక పాలన సాగిస్తున్నాయని, కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పౌరహక్కుల ఉద్యమ నేత, విద్యావేత్త కనకాచారి 12వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎం ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, టి. సుబ్బారెడ్డి రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

చారిత్రక సంపద పరిరక్షణ అభినందనీయం

మొగల్రాజపురం(విజయవాడ సిటీ): కళలు, చారిత్రక, వారసత్వ సంపదలను పరిరక్షించి భవిష్యత్తు తరాలకు తెలియజేయడం అభినందనీయమని రాష్ట్ర జల వనరులశాఖలోని పునరావాస కమిషనర్ గొర్ల రేఖారాణి అన్నారు. స్థానిక కల్చరల్ సెంటర్ ఆఫ్ అమరావతి, విజయవాడను శనివారం ఆమె సందర్శించారు. ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను తిలకించారు. సాంస్కృతిక, చారిత్రక సంపద పరిరక్షణకు తీసుకుంటున్న కార్యక్రమాలను సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి ఆమెకు వివరించారు.

సాగు తీరుతెన్నులపై పరిశీలన

రేమల్లె(హనుమాన్ జంక్షన్ (గ్రామీణం): అమెరికాకు చెందిన ఐవోవా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతినిధులు శుక్రవారం బాపులపాడు మండలం రేమల్లెలో పర్యటించారు. మన రాష్ట్రంతో ఎంవోయూ కుదిరిన నేపథ్యంలో ఇక్కడ సాగు పద్ధతులు పరిశీలించేందుకు వచ్చారు. ప్రధానంగా ఉద్యాన పంటల సాగు, ఆదాయ, వ్యయాలు, సంప్రదాయ పంటల నుంచి ఉద్యాన పంటలకు అన్నదాతలు ఏ విధంగా మరలుతున్నారు, అంతర పంటలతో ఉపయోగాలు, తదితర విషయాలను ప్రత్యక్షంగా తెల్సుకున్నారు. వీటిని వీడియో రూపంలో చిత్రీకరించారు. వ్యవసాయశాఖ కమిషనరేట్ అదనపు డైరెక్టర్ విజయలక్ష్మి, శాస్త్రవేత్తలు వీరికి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి డి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కోకో తోటను పరిశీలిస్తున్న అధికారులు, అమెరికా ప్రతినిధులు

శివగిరిపై దక్షిణ కొరియా కార్టూనిస్టు పూజలు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: వినాయక చవితి సందర్భంగా శుక్రవారం శివగిరిక్షేత్రంపై నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో దక్షిణ కొరియాకు చెందిన కార్టూనిస్టు జియంగ్ జాసీ పాల్గొన్నారు. పంచముఖ శివలింగం, జ్యోతిర్లింగానికి ఆమె పూజలు చేశారు. అష్టాదశ శక్తిపీఠాలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రాన్ని సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మనస్సుకు ప్రశాంతతతో పాటు ఆధ్యాత్మికతకు వేదికగా ఉందని అభివర్ణించారు. ఈ సందర్భంగా జియంగ్ జాసీని శివగిరిక్షేత్ర వ్యవస్థాపకులు మల్లికార్జునశర్మ సత్కరించారు.



పూజలు చేస్తున్న జియంగ్ జాసీ

దేశభక్తిని చాటిచెప్పిన 'పృథ్వీరాజ్'

సత్యనారాయణపురం: ప్రముఖ రంగస్థల కళాకారులు నంది పురస్కార గ్రహీత పి.వి.ఎన్ కృష్ణ రచన, దర్శకత్వం వహించడంతో పాటు నటించిన 'పృథ్వీరాజ్' రాసో నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. శనివారం రాత్రి ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రాంగణంలో దీనిని ప్రదర్శించారు. దేశభక్తిని ప్రధాన అంశంగా చేసుకొని దీనిని రూపొందించారు. పృథ్వీరాజ్‌గా ప్రసాద్, మహ్మద్‌ఘోరిగా పిళ్లానటరాజ్, రాణి సంయుక్తగా సురభి ప్రభావతి తదితర 20 మందికిపైగా కళాకారులు పాల్గొన్నారు.



నాటకంలోని ఓ సన్నివేశం

అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత గూడు

■ దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్మాణం

■ 1090 భవనాలు కట్టేందుకు ప్రణాళిక

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే

చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు సమకూరనున్నాయి. జిల్లాలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి పక్కా భవనాన్ని నిర్మించేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకునేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. భవనాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం ఆర్‌డీవో, తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణానికి రెవెన్యూ యంత్రాంగం భూమిని కేటాయించగానే మూడు నెలల్లో భవనం నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. ఉపాధి హామీ నిధులకు తోడు స్వచ్ఛంద సంస్థలు అందించే ఆర్థిక సహకారంతో ఐసీడీఎస్ అధికారుల పర్యవేక్షణలో దాదాపు వెయ్యి భవనాలను త్వరలో నిర్మించనున్నారు.



జిల్లాలో పరిస్థితి ఇదీ

జిల్లాలో 3812 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిల్లో 2180 కేంద్రాలు శాశ్వత భవనాల్లోనే కొనసాగుతున్నాయి. మిగిలిన 1632 కేంద్రాలకు భవనాల కొరత ఉంది. ఈ నేపథ్యంలో ఫేజ్-1, 2ల కింద ఉపాధి, కలెక్టర్ నిధుల నుంచి 376 కేంద్రాలను నిర్మిస్తున్నారు. మరో 166 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన 1090 కేంద్రాలకు భవనాలను నిర్మించాలి. వాటిని కూడా పూర్తి చేయడానికి కలెక్టర్ కార్యాచరణ రూపొందించారు. సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చిన దాతలు, స్వచ్ఛంద సంస్థల చేయూతతో భవనాల నిర్మాణం పూర్తి చేయాలని ఆయన భావిస్తున్నారు.

ఒక్కోదానికి రూ.7 లక్షలు

ప్రస్తుత పరిస్థితుల్లో ఒక్కో భవన నిర్మాణానికి రూ. 7 లక్షలు అవసరమవుతాయని గృహ నిర్మాణ శాఖ అధికారులు అంచనాలు రూపొందించారు. ఈ నేపథ్యంలో దాతల నుంచి రూ. 2 లక్షలతో పాటు ఇతర ప్రభుత్వ నిధులను జోడించి నిర్మాణాలను చేపట్టాలని జిల్లా యంత్రాంగం భావిస్తోంది. భవనాలు నిర్మించాల్సిన 1090 కేంద్రాలకు ముందుగా గ్రామాల్లో స్థలాలను గుర్తించి కేటాయించాలని కలెక్టర్ లక్ష్మీకాంతం ఆర్‌డీవో, తహసీల్దార్లకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రానికి అనువైన ప్రాంతాన్ని నిర్ణయించి నివేదికలను జిల్లా యంత్రాంగానికి వారు అందించాల్సి ఉంది.

ఎన్‌ఆర్‌ఐ, సీఎస్‌ఆర్ నిధులతో...

ఎన్‌ఆర్‌ఐల నేతృత్వంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలకు నిధులను సమకూర్చడానికి ఉత్తర అమెరికాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి కోమటి జయరామ్ సుముఖత వ్యక్తం చేశారు. నిధుల లభ్యతను బట్టి వెయ్యి కేంద్రాలకు ఒక్కొక్క దానికి రూ. 2 లక్షల మేర నిధులను సమకూర్చేటట్లు ఎన్‌ఆర్‌ఐలు అంగీకరించారు. పరిశ్రమలు కలిగిన ప్రాంతాల్లో పరిశ్రమల సామాజిక బాధ్యత(సీఎస్‌ఆర్)గా కేంద్రాల నిర్మాణాలకు వారి ఆర్థిక సహాయ సహకారాలను తీసుకోవాలని జిల్లా యంత్రాంగం భావిస్తోంది. లయన్స్ క్లబ్ కూడా ముందుకు వచ్చే అవకాశం ఉంది.

దశల వారీగా..

జిల్లాలోని 1090 అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించాలి. కలెక్టర్ సూచన మేరకు స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమలు, ఎన్‌ఆర్‌ఐలను భాగస్వాములను చేస్తున్నాం. దీనిపై కలెక్టర్ పూర్తి స్థాయిలో దృష్టి సారించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

– కృష్ణకుమారి, సీడీపీవో



వినాయకుడికి ఉండ్రాళ్లు సమర్పిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

గణనాథునికి నీరాజనం

గాంధీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే: వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా డూండీ గణేష్ సేవా సమితి నిర్వహణలో నగరంలోని జింఖానా మైదానంలో ఏర్పాటు చేసిన 72 అడుగుల భారీ గణనాథుని విగ్రహాన్ని దర్శించేందుకు భక్తులు పోటెత్తారు. పండుగ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు నగరం, పరిసర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. కమిటీ గౌరవాధ్యక్షుడు బొండా ఉమామహేశ్వరరావుతో పాటు జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, నగర ప్రముఖులు విచ్చేసి వినాయకుడికి ఉండ్రాళ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడ మేయర్ కోనేరు శ్రీధర్, పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని, జిల్లా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, ఏలూరు మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ పలువురు ప్రజాప్రతినిధులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు భారీగా తరలివస్తుండడంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సత్యనారాయణపురం సీఐ ముత్యాల సత్యనారాయణ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. తోపులాటలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు ప్రైవేటు భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. పండుగ రోజు లక్షల మందికిపైగా భక్తులు సందర్శించినట్లు కమిటీ అధ్యక్షుడు పారేపల్లి రాకేష్ తెలిపారు.

కృష్ణా డెల్టాలో 8.42 లక్షల ఎకరాల్లో వరినాట్లు పూర్తి

సూర్యారావుపేట(విజయవాడ), న్యూస్‌టుడే: కృష్ణా డెల్టాలో 8.42లక్షల ఎకరాల్లో వరినాట్లు పూర్తయ్యాయని జలవనరుల శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణా తూర్పు డెల్టాకు 30.87 టి.ఎం.సి.లు, పశ్చిమ డెల్టాకు 16.49 టి.ఎం.సి.లు సాగునీరు అందించినట్లు తెలిపారు. కృష్ణా తూర్పు డెల్టా పరిధిలో 5.67 లక్షల ఎకరాలకు 4.72లక్షల ఎకరాలు, పశ్చిమ డెల్టా పరిధిలో 5.71 లక్షల ఎకరాలకు 3.70లక్షల ఎకరాల్లో వరినాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఇప్పటి వరకు పట్టిసీమ ద్వారా గోదావరి నీళ్లు కృష్ణాకు తీసుకురావడం వల్ల కృష్ణా రైతాంగానికి నీటి ఇబ్బందులు లేకుండా సకాలంలో వరిసాగుకు నీళ్లు అందించామని తెలిపారు.

కృష్ణా జిల్లాతో సినారె బంధం విడదీయరానిది

కృష్ణలంక, న్యూస్‌టుడే: తెలుగు భాషా సంస్కృతుల వ్యాప్తిలో సినారెది అగ్రస్థానమని శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. కల్చరల్ సెంటర్ ఆఫ్ అమరావతిలో శనివారం సాయంత్రం కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రచురించిన 'సినారె సాహిత్య వివేచన' వ్యాస సంకలనం పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కృష్ణాజిల్లాతో సినారె అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. దివిసీమ ఉప్పెన సందర్భంగా ఏర్పడిన దయనీయ పరిస్థితిని ఆయన స్వయంగా పరిశీలించి చలించిపోయారని పేర్కొన్నారు. ఉప్పెనలో ప్రాణాలతో బయటపడిన ఒక గర్భవతి ప్రసవించిన మగబిడ్డకు ఆయన జలవీరుడిగా పేరు పెట్టినట్లు గుర్తుచేశారు. ఆయన మానవతా, గాంధేయ, తెలుగు జాతీయవాదిగా, కవిగా రాజ్యసభ సభ్యుడిగా ప్రశంసనీయమైన సేవలందించినట్లు చెప్పారు. సంకలనాన్ని ఆవిష్కరించిన తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య యస్వీ సత్యనారాయణ మాట్లాడుతూ సినారెను నిత్యచైతన్యకవితావ్రతుడిగా అభివర్ణించారు. ఆధునిక తెలుగు కవులపై ఆయన ముద్ర ఎంతో ఉన్నదన్నారు. నండూరి రాజగోపాల్, డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, గుత్తికొండ సుబ్బారావు, జీవీ పూర్ణచంద్, గుమ్మా సాంబశివరావు, గోళ్ల నారాయణరావు, అధిక సంఖ్యలో సినారె అభిమానులు, కవులు తదితరులు పాల్గొన్నారు.



సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న బుద్ధప్రసాద్, శివనాగిరెడ్డి, పూర్ణచంద్, రాజగోపాల్ తదితరులు

బాధితులకు భరోసా ఇచ్చేందుకే 'మీకోసం'



అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

గొడుగుపేట(మచిలీపట్నం),న్యూస్‌టుడే: బాధితులకు అండగా ఉంటూ వారికి భరోసా ఇచ్చేందుకు మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి అన్నారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో శనివారం మీకోసం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నందిగామ, నూజివీడు సబ్‌డివిజన్‌ల పరిధిలోని బాధితులకు అందుబాటులో ఉండేందుకు ప్రతి శనివారం విజయవాడలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. బాధితుల పక్షాన పోలీసు శాఖ ఉంటుందని చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి అర్జీలు స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత స్టేషన్ అధికారులను ఆదేశించారు.





అందరివాడికి

ఆత్మీయ సత్కారం







ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత శనివారం తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ముప్పవరపు వెంకయ్యనాయుడికి రాజధాని వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఊరూవాడా ఏకమై.. చిన్నాపెద్దా కలిసి వచ్చి.. కరతాళధ్వనులతో ఆయన రాకను వేడుకగా నిర్వహించారు. దారి పొడవునా.. విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. చేతులలోని జాతీయ పతాకాలను ఊపుతూ జేజేలు పలికారు. వెంకయ్య అందరికీ అభివాదం చేస్తూ గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో కలసి ఓపెన్‌టాప్ వాహనంలో ముందుకు సాగారు.



విమానాశ్రయంలో వెంకయ్యనాయుడికి స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రులు అశోక్‌గజపతిరాజు, సుజనా చౌదరి, సభాపతి కోడెల శివప్రసాదరావు



గజమాలతో వెంకయ్యకు సత్కారం



గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబులతో ఉపరాష్ట్రపతి వెంకయ్య ముచ్చట్లు

సచివాలయం వద్ద జరిగిన సత్కార సభలో వెంకయ్యనాయుడుకి ఆశీర్వచనాలు అందిస్తున్న తితిదే వేదపండితులు



మోదీ మాస్క్‌తో అభిమాని





మార్గ పొడవునా విద్యార్థుల స్వాగత హేల



తప్పెట గుళ్ల కళాకారుల ఉత్సాహం



విమానాశ్రయం నుంచి ప్రదర్శనగా వెళుతున్న వెంకయ్య





గన్నవరం నుంచి విజయవాడ వరకు జాతీయపతాక రెపరెపలు

ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం..

ఉప రాష్ట్రపతి ర్యాలీ గన్నవారం విమానాశ్రయం నుంచి ప్రారంభమైంది. పాఠశాల విద్యార్థులు ఉదయం 8గంటలకే రహదారుల పైకి చేరుకున్నారు. క్రమ శిక్షణతో మెలిగి.. రహదారికి పక్కగా వరుసగా నిలబడ్డారు. విమానాశ్రయం వీఐపీ ద్వారం వద్ద నుంచి ప్రారంభించి.. స్వాగత ఏర్పాట్లు అట్టహాసంగా చేశారు. వందలాది కళాకారులు నృత్యాలు, విచిత్ర వేషధారణలు, విన్యాసాలు, ప్రదర్శనలతో ఉపరాష్ట్రపతిని ఆహ్వానించారు. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కళాకారులు పగటి వేషాలు, జానపద, గరగ నృత్యాలు, పులివేషాలు, గిరిజన కొమ్ము నృత్యాలు, తప్పెటగుళ్లు, డ్రాగన్లతో ప్రదర్శనలను దారి పొడుగునా ఏర్పాటు చేశారు. గ్రామీణ డప్పు వాయిద్య కళాకారులు, కోలాట కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గన్నవరం విమానాశ్రయం వద్ద ప్రారంభంలో సెయింట్ జాన్స్ విద్యార్థులు తమ బ్యాండ్‌తో ఆకట్టుకున్నారు. బందరు రోడ్డులో సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినులు తమ బ్యాండ్‌తో అదరగొట్టారు. ఇలాగే దారిలో విద్యార్థులు ఎక్కడికక్కడ ఉత్సాహంగా స్వాగత వేడుకల్లో పాల్గొన్నారు.

దారి పొడవునా జేజేలు

గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రారంభమైన ర్యాలీ నెమ్మదిగా.. సాగుతూ ముందుకెళ్లింది. 23 కిలోమీటర్ల మేర విద్యార్థులు, ప్రజలు, నాయకులు ఉండడంతో అందరినీ పలకరిస్తూ.. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓపెన్‌టాప్ వాహనంలో ముందుకుసాగారు. దీంతో విమానాశ్రయం వద్ద ఉదయం 9.20 నిమిషాలకు ప్రారంభమైన ర్యాలీ.. విజయవాడ ప్రకాశం బ్యారేజీ సమీపంలో ఉన్న శనీశ్వరాలయం వద్దకు చేరుకునే సరికి రెండు గంటలకు పైగా సమయం పట్టింది. జాతీయ రహదారి మీదుగా సాగిన ర్యాలీ రామవరప్పాడు చౌరస్తా, ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం, రమేష్ ఆసుపత్రి మీదుగా బెంజిసర్కిల్‌కు చేరుకుంది. అక్కడి నుంచి బందరు రోడ్డులోనికి ప్రవేశించి.. ఇందిరాగాంధీ స్టేడియం, స్వరాజ్యమైదానం, పోలీస్ కంట్రోల్‌రూం ముందున్న పైవంతెన మీదుగా.. మున్సిపల్ కార్పొరేషన్ ముందునుంచి సాగింది. బెంజిసర్కిల్ వద్ద భారీగా సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కత్తి, కర్రసాముతో పాటూ అన్ని రకాల కళాకారులు తమ ప్రదర్శనలతో స్వాగతం పలికారు. మధ్యలో అక్కడక్కడా వాహనాన్ని ఆపి.. స్థానిక నాయకులు వెంకయ్యనాయుడిని సత్కరించారు. ప్రకాశం బ్యారేజీ వద్ద తెదేపా, భాజపా నాయకులు స్వాగతం పలికారు. అక్కడితో.. ఓపెన్‌టాప్ స్వాగత ర్యాలీ ముగిసింది. అనంతరం వెలగపూడి సచివాలయం చేరుకున్న వెంకయ్యకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పౌర సన్మానం చేశారు. కార్యక్రమంలో గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, కరెన్సీనగర్, పటమట, కృష్ణలంక, రామవరప్పాడు(విజయవాడ), గన్నవరం, తుళ్లూరు, మంగళగిరి



ఆకట్టుకున్న గిరిజన నృత్యం





ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచిన గిరిజన యువతులు



మత్స్యకారుల వేషధారణలో విద్యార్థులు



బేతాళ నృత్యాల సందడి



బ్యాండ్ బాజారే



THE EENADU WAY CLASSIFIEDS

EENADU CLASSIFIEDS

అమరావతి

ఆదివారం 27 ఆగస్టు 2017

INDEX

AGRIBUSINESS

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం ఎర్రచందనం మలబారువేప, టేకు లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీస్ & రీప్లేస్‌మెంట్. ✆ 97055 99599, 81850 37777.

నాటుకోళ్ళు అమ్మబడును. హోల్‌సేల్ & రిటైల్, పెదఅవుటుపల్లి, తెంపల్లిరోడ్ Cont: 91000 80267, 99666 29319.

POULTRY

నాటుకోళ్ల అమ్మకం: సంప్రదించండి. ✆ 99494 52666.

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

AUTOMOTIVE

VEHICLES FOR SALE



Tata Indigo ECS 2012 Model for Sale Contact: 93464 73489, 86396 17245.



మహేంద్ర 17+1 Seater, 2007 మోడల్ ఇబ్రహీంపట్నంనందు గల స్కూల్ బస్ అమ్మబడును. ✆ 80082 52295, 99858 88023.



చంటి కార్స్ నిజాయితీకి నిదర్శనం. మా వద్ద అన్నిరకముల కార్లు అమ్మబడును. మరియు కొనబడును. Opp. మెట్రో, రవీంద్రభారతి స్కూల్ రోడ్డు, మొగల్‌రాజపురం, విజయవాడ. ✆ 98664 47090, 98665 57090.



DRIVING SCHOOLS

అమ్ములు స్వాతీ డ్రైవింగ్ స్కూల్ 2 +4 వీలర్ నేర్పించబడును. ★ Swift, Dezire A/C కార్లలో మీ ఇంటివద్దనే డ్రైవింగ్ నేర్పబడును. Cont: 93939 37780, 98853 65786.

న్యూవేవ్ డ్రైవింగ్ స్కూల్‌లో అందరికి అందుబాటు ఫీజులో లేడీస్‌కి 2&4 వీలర్ డ్రైవింగ్ లేడీస్‌తో నేర్పబడును. PWD గ్రౌండ్ & జింఖానా గ్రౌండ్స్ ✆ 96760 12204, 88854 35666

మీ సొంత కారు మీద మీ కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో 10 రోజులలో పూర్తి ఫండమెంటల్స్‌తో పూర్తి డ్రైవింగ్ నేర్పబడును. B.R. పండిట్, R.R. డ్రైవింగ్ స్కూలు సంప్ర ✆ 94412 46637.





BUSINESS SERVICES

బాసుమతి రైస్ హోల్‌సేల్ రేట్లకే సప్లయ్ చేయబడును. Basmati Rice Sales in Whole Sale Rates. ✆ 99631 67433, 97008 81214.

WANTED DEALERS / AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

First Flight కొరియర్స్ Ltd. కం॥లో ఏరియాలు వారిగా ఫ్రాంఛైజీలు కావలెను. విజయవాడ స్వామి Street beside పోస్ట్ ఆఫీస్, గాంధీనగర్. ✆ 9676868585/ 9000699952.

BUSINESS OFFER

షేర్ మార్కెట్: నాలెడ్జ్: షేర్స్, ఫ్యూచర్స్, ఆప్షన్స్, కరెన్సీ, కమొడిటీస్ 10 రోజులలో ట్రైనింగ్ ఇవ్వబడును. Fundamental & Technical Analysis Material ఇవ్వబడును. ఫీజు: 1500/- Opportunity for New Franchisees. సంప్ర॥ శ్రీమన్నారాయణ కన్సల్టెన్సీ. ✆ 9440190971.

పేపర్ ప్లేట్, పేపర్ గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్టు ద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ఎవరికైన బ్యాంక్ లోన్ సదుపాయం. ✆ 99511 33331, భీమవరం.

Data Entry new projects available with good payout for long term contract. Office setup mandatory with min 5-8 systems ✆ 8978148055

Learn To Trade Forex Online From Home And Be Your Own Boss. For Course Details In Your City Call: 092466 22322.

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

Startup Amaravati !! Workshop on " Online Business Opportunities & Digital Marketing " Call ✆ 94409 77111, 95059 49777.

గణేష్‌నాగ కుటీర పరిశ్రమ 23 వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం తయారు అయినవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. గుంటూరు. ✆ 95056 88898

బట్టలు ఆరవేసుకొనే సింగిల్‌లైన్ ఆపరేటెడ్ Fully Hanger యొక్క చానల్స్ బల్క్‌గా లభించును. ✆ 70320 85103.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908703866

శ్రీ వాసవి కుటీర పరిశ్రమ తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైన సరుకు మేమే కొంటాం. హైడ్రాలిక్ మిషన్స్ కలవు. కోతిబొమ్మ సెంటర్, గుడివాడ. ✆ 98491 23008.

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేసి. రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అచ్చు మైనము మేము ఇస్తాం. No Charges 09791195576, 09790852975

FOR SALE

Lodge/ Restaurant for sale in Heart of Machilipatnam (08985783668)

గుంటూరులో ప్రముఖ Weight loss Centre అమ్మకంనకు కలదు. prime Locality మెయిన్‌రోడ్ 2000 sft ఫుల్లీఫర్నిష్డ్ విత్ మిషనరీ. ✆ 97035 77899.

9అడుగుల ఎత్తు ఫిల్లర్ బాక్సులు-120 sets 4 1/2 అడుగుల ఎత్తు ఫిల్లర్ బాక్సులు-120 sets అమ్మబడును. గుంటూరు-2 ✆ 98482 23494.

స్కూల్ సంబంధించిన బెంచీలు, ఫ్యాన్‌లు, ఆఫీస్‌టేబుల్స్, కుర్చీలు అమ్మబడును. ✆ 99121 21899.

కానూరు గాంధీబొమ్మ సెంటర్‌లో అను ఎలక్ట్రికల్ & హార్డ్‌వేర్ పూర్తి రన్నింగ్‌లో ఉన్న షాపు అమ్మకానికి కలదు. సంప్రదించవలసిన నెం. ✆ 94417 14399.

VJA, పుష్పా హోటల్ సెంటర్‌లో మంచి రన్నింగ్‌లో ఉన్న మెడికల్ & ఫ్యాన్సీ షాపు పూర్తి ఫర్నిచర్‌తో అమ్మకానికి కలదు. ✆ 93979 16834.

PACKERS & MOVERS

Sri Chowdary Packers & Movers. ★★ House Hold Articals packing & Shifting all over India. ✆ 93463 47747, 99636 72998.

మీరు ఇల్లు మారాలంటే ★★★అమ్ములు ప్యాకర్స్ & మూవర్స్ ప్యాకింగ్/ లోడింగ్/ అన్‌లోడింగ్, ట్రాన్స్‌పోర్టేషన్ ఏ ప్రాంతానికైనా సరే!. ✆ 96662 49249, 90520 16555.

Sri Balaji Packers & Movers ★★★ House Hold Articles Packing & Shifting All Over India Cont: ✆ 98481 96622, 6696622.

Speed Packers & Movers. ★★ House Hold Articles Packing & Shifting All over India. ✆ 83673 63636, 77995 56446.

Chowdary Packers & Movers. Solution for Packing, Moving of House hold Goods. ✆ 98481 11998, 98481 10155, 6645952, 6645962, 2484186.

Capital Packers & Movers ★ House Hold goods Shifting Local, All over India. Cont ✆ 98487 51668, 94924 83851, 73866 77158.

Tirumala Packers & Movers an ISO 9001:2008 Certified Co. Household Goods Shifting anytime any where. ✆ 97043 64389, 92900 87673.

Sri Saibaba Packers & Movers. ★★ Packing & Shifting all over India. Daily: Hyd, Chennai, VZG, Mumbai, Delhi. ✆ 97030 92383, 94407 41749.

R.K Packers & Movers House Hold Articals Packing & Shifting All Over India Dialy: HYD, Vizag, Delhi, Mumbai ✆ 96666 74028, 73822 23955.

Zee Packers & Movers ★ మీ ఇంటి సామాన్లు చేరవేయుటలో నమ్మకమైన సంస్థ. లోకల్/ ఆల్ ఇండియా సర్వీస్ ✆ 98858 88786, 98856 36363.

BUILDING & CONSTRUCTION

మీ ఇంటిని మరియు ఏ ఇతర కట్టడాలైనా పూర్తి క్వాలిటీతో కట్టించబడును. ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వబడును. ✆ 77805 69091, 97034 19192.

సంజయ్‌రామ్ కన్‌స్ట్రక్షన్స్: అతితక్కువ ఖర్చు పూర్తి క్వాలిటీతో మీ ఇంటిని & ఏ కట్టడాలైనా కాంట్రాక్ట్ పద్ధతిలో నిర్మించబడును. ఇంటీరియర్స్, ప్లాన్లు, లోన్ సౌకర్యం. ✆ 90002 17513.

ARCHITECT & ENGINEERS

AP CRDA & VMC లో ఇండివిడ్యువల్, గ్రూప్ హౌస్, అపార్ట్‌మెంట్స్ మరియు అన్ని రకముల ప్లాన్స్ ఆన్‌లైన్‌లో అప్రూవల్ చేయుటకొరకు సంప్ర: రామాను శ్రీనివాసరావు, AP CRDA & VMC లైసెన్స్‌డ్ సివిల్ ఇంజినీర్. Cell: 81251 12244.

మీ(మా) ఆలోచనా విధానానికి 100% వాస్తుననుసరించి మీ బిల్డింగ్, అపార్ట్‌మెంట్, కాంప్లెక్స్ ప్లాన్లు కొరకు R.K. Associates ✆ 94401 23400.

ఈశ్వర్ అసోసియేట్స్ Govt. లైసెన్స్‌డ్ ఇంజినీర్‌చే మీ బిల్డింగ్ ప్లాన్స్ VMC & CRDAలో అప్లై చేసి తక్కువ రేటుకే క్వాలిటీగా కట్టబడును. ✆ 89777 71989.

WATER PROOFING

101% వాటర్‌ప్రూఫింగ్ సివిల్ ఇంజినీర్ పర్యవేక్షణలో అత్యాధునిక పవర్‌మెషిన్ ద్వారా ఇంటికప్పులు, ఫ్లోరింగ్‌లు, బాత్‌రూమ్‌లు (పగలకొట్టకుండా) 20 సం. అనుభవం. ✆ 99124 71999 www.water-proofing.in

సురక్షా వాటర్ ప్రూఫ్ సొల్యూషన్స్ 100% గ్యారంటీ స్లాబ్ లీకేజ్, బాత్‌రూం లీకేజ్, వాటర్ ట్యాంక్, వాల్‌క్రాక్స్, అన్ని రకముల లీకేజీలు చేయబడును. ✆ 99088 59392.

100% వాటర్‌ప్రూఫింగ్ త్రిపుర Leak Lock works L&T, GMR టెక్నీషియన్స్‌చే బాత్‌రూమ్ లీక్స్, స్లాబ్స్, వాటర్‌ట్యాంక్ లీక్స్ చెమ్మలు రాకుండా అన్నిరకాల లీకేజీలు చేయబడును. ✆ 90001 00578.

మిలియన్ వేస్ వాటర్ ప్రూఫింగ్: స్లాబులు, వాటర్ ట్యాంక్స్, వాల్‌క్రాక్స్, బాత్‌రూమ్‌లు పగలగొట్టకుండా L&T టెక్నీషియన్స్ ఆధ్వర్యంలో చెమ్మ నివారణకై. ✆ 88852 95989.

BOREWELLS

సాగర్ బోర్‌వెల్స్ సరసమైన ధరలకు మీరు మెచ్చిన విధముగా మీ నీటి అవసరాలను తీర్చెందుకు 4 1/2, 6 1/2 రింగ్, రోటరి బోర్లు వేయబడును. సంప్ర: 96522 46869, 79810 75683.

BEAUTY / PERSONAL CARE

A/C వీనస్: కుసుమ ఈTV2 సఖీ & ఈనాడు వసుంధర ఫేమ్. ఒబేసిటి, లేజర్, స్కిన్ & హెయిర్ ట్రీట్‌మెంట్స్‌పై 100% రిజల్ట్స్ గ్యారంటీ. పూర్తి బ్యూటీ డిప్లొమా కోర్సు గలదు. గాయత్రినగర్, Ist లైన్, బెంజి సర్కిల్ (Govt. Cer) ✆ 92464 14952.

BEAUTY PARLOUR

బ్యూటీపార్లర్ సామాన్లు అమ్మబడును. మిర్రర్, ఫేషియల్ బెడ్, ఐ బ్రోచెర్స్ అమ్మబడున. M. శ్రీలక్ష్మి ✆ 74168 64838.

రెయిన్‌బో బ్యూటీకేర్ స్త్రీలకు మాత్రమే. మీ ఇంటి వద్దనే అధిక బరువు తగ్గించుట నెలకు 5-6Kg, వెయిట్‌లాస్ & ఇంచ్ లాస్, కేరళ ఆయిల్స్‌తో మసాజ్ ★ అన్ని రకముల ఫేషియల్స్ కలవు. ✆ 97038 82986

COMPUTER

Computer Serving at ur Door Step @ 250. ★★ Sales and Service @ Sri Sai Computers. ✆ 98487 48333, 99858 57567.

కంప్యూటర్ మీ ఇంటివద్దనే అతి తక్కువ ఖర్చుతో సర్వీస్ చేయబడును. @ 250/- 24/7 సర్వీస్ హార్డ్‌వేర్ & నెట్‌వర్కింగ్ 100% ప్రాక్టికల్స్‌తో ట్రైనింగ్. ✆ 78426 26999.

COMPUTER EDUCATION

ANIMATION

మల్టీమీడియా యానిమేషన్ రంగంలో యువతకు అద్భుత అవకాశాలు. కోర్సులు : ఇంటర్ (CGA, CSE), డిగ్రి : B.Sc, విజువల్ కమ్యూనికేషన్, వెబ్ & 2D, 3D, VFX ✆ 88858 44599.

EDUCATION

Become Expert in C/C++ Programming Good Opportunity for B.Tech Students. ✆ 70939 96999.

"విద్యానవనం" సివిల్ సర్వీసెస్ (IAS, IPS, IFS) & గ్రూప్1, ఇతర పోటీ పరీక్షలకు అత్యుత్తమమైన శిక్షణ కొరకు గురునానక్ రోడ్ VJA-8. ✆ 83419 73286.

అతి తక్కువ ఫీజుతో 10th, ఇంటర్, డిగ్రీ, PG, సింగిల్ సిట్టింగ్, B.Tech, M.Tech, M.Phil, PHD, Eligible for All Govt Jobs. న్యూలైఫ్ ఇన్‌స్టిట్యూట్ 4/7 బ్రాడీపేట గుంటూరు. అడ్మిషన్ గైడెన్స్ ✆ 92480 10203

ఇంటర్, MLT, MPHW (F) నర్సింగ్ & MPHA హెల్త్ అసిస్టెంట్ Govt. - Regd. కోర్సునకు అడ్మిషన్లు SC, ST, BCలకు స్కాలర్‌షిప్. తమ్మినేని ఇన్‌స్టిట్యూట్, VIJ. సంప్ర॥ ✆ 98482 42880.

SPOKEN ENGLISH

30రో॥ ఇంగ్లీష్, హిందీలో మాట్లాడలేకపోతే ఫీజు వాపస్ & తెలుగు, ఇంగ్లీష్, హిందీలో చదవటం, వ్రాయటం నేర్పబడును. ఇండివిడ్యువల్ టీచింగ్. ✆ 92474 75556.

COACHING CENTRES

Inter/Degree One Sitting Direct 10th B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. 81848 04474, 95738 86603.

ప్రీ-ప్రైమరి టీచర్స్ ట్రైనింగ్‌లో శిక్షణ. గవర్నమెంట్ రికగ్నైజ్డ్ సర్టిఫికేట్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అమెరికన్ మాంటిస్సోరి టీచర్స్ ట్రైనింగ్ కోర్స్. ✆ 92462 22529.

HOME TUITIONS

Navabharath Maths Home Tutions. IX, X (state & CBSE) +1, +2, (CBSE), Jr & Sr Inter, EAMCET, JEE, IIT, B.Tech, CA - CPT. ✆ 98668 14416.

ప్రత్యూష హోం ట్యూషన్స్ LKG To P.G, B.Tech, Eamcet, NEET, JEE, IIT, CA, CPT, GRE, E & H కంప్యూటర్స్ ఆల్ హోంట్యూటర్స్‌కు. ✆ 0866-6535749, 92900 05677.

మోక్ష హోమ్‌ట్యూషన్స్, LKG to P.G, B.Tech, NEET,కంప్యూటర్స్ ఆల్ హోమ్‌ట్యూటర్స్ కొరకు సంప్రదించగలరు. పాస్ గ్యారంటీ ప్రోగ్రామ్ మా ప్రత్యేకత. ✆ 90146 63999.

HAND WRITING COURSE

మీ పిల్లల (3rd-PG స్టూడెంట్స్) అందమైన చేతిరాత కొరకు హ్యాండ్ రైటింగ్‌లో అంతర్జాతీయ అవార్డు (USA) పొందిన T. వినోద్ గారి సండే క్లాసులలో చేర్పించండి. ✆ 99486 21680.

FOOD & RESTAURANT

CATERING SERVICES

"మీ ఇంటి వద్దకే" నోరూరించే శాఖాహార భోజనం. అనుభవజ్ఞులైన వంటవారిచే తయారు. లయన్-TVKS శాస్త్రి, హిమబిందు (క్యాటరర్స్) డైలీ మీల్స్. ✆ 93921 44299, 81433 44299.

HEALTH CARE

ఆరోగ్యమే మహాభాగ్యము. మన ఇంట్లో మనం తాగే నీరు ఎంతవరకు సురక్షితమో ఉచితముగా తెలుసుకొనుటకు VJA వాసులకు మాత్రమే. సంప్ర॥ ✆ 99897 69073.

YOGA & MEDITATION

సిద్ధయోగి శ్రీ నాగేశ్వర మహర్షిగారి శివసిద్ధికుండలినీ యోగా ఉ॥ 6- 7.30, సా॥ 6- 7.30 డా॥సుధామయి యోగసుధా స్రవంతి ✆ 81060 22544, 98480 50178.

HOME NEEDS

MOSQUITO SCREENS

మీ డోర్స్ & విండోస్‌కు ఇంపోర్టెడ్ USA మస్కిటో నెట్, కర్టెన్‌రాడ్స్ & కిచెన్ చిమ్నీ, Hobs & Accessories ★ శ్రీవైష్ణవి ఇంటీరియర్స్, పంట కాలువ రోడ్, పటమట. ✆ 98487 50513, 98496 59869.

PEST CONTROL

సాయిబాలాజీ పెస్ట్‌కంట్రోల్ 20 సం॥ అనుభవంతో 6 సం॥ గ్యా॥ వాసనలేని, మరకలు పడని ISI కెమికల్స్. ★ అతితక్కువ ఖర్చుతో. ✆ 98668 92968, 89853 51383.

చెదలు, బొద్దింకలు మరియు అన్నిరకాల పెస్ట్ సర్వీస్ (వాసనరాని) కెమికల్స్ SS HICARE PEST CONTROL (I) PVT LTD (ISO Certified) ✆ 9959955554/9177567788.

